★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు
RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు


ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక


CHRISTAVANAADU
Telugu Fortnightly, REGD. NEWS PAPER

POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 6 సంచిక : 18 & 19 ఎడిటర్ : వై.కనకరాజు 2012 జూలై 1-31 పేజీలు : 6 ₹ : 5

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.
★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




ప్రియులారా!


మానవ చరిత్రలో ఉన్న తంగా జీవించినవారికి అనేక రకాల బిరుదులిచ్చి సత్కరించుట ఆనవాయితీ. ఒకసారి ఇవ్వబడిన తరువాత ఇంకొక సారి ఎవరికీ ఇవ్వలేనిది, ఇవ్వలేనటు వంటిదైన అద్వితీయ బిరుదే 'శకపురుషుడు'. అట్టి శక పురుషుడైన యేసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ అనేకులకు ప్రకటించే భాగ్యం క్రైస్తవులైన వారికి దక్కుట దైవ సంకల్పమని మనం భావించాలి. అది దేవుని ఉచి త కృప మాత్రమే. దాన్ని మనం ఉచితంగానే పొందితిమి.

మానవ చరిత్రను వ్రాయాలంటే ఆయన శకాన్ని బట్టి వ్రాయుట ప్రపంచమంతా తెలుసు. ఆయన కంటే ముందు, ఆయన తరువాత జీవించిన వారిలో లోక ప్రసిద్దులున్ననూ ఎవరికీరాని ఘనత ఆయనకే కలుగుటకు కారణమేంటి అని ఆలోచిస్తే లోకుల కన్నులకు అది ఆశ్చర్యంగా కన్పడొచ్చు. జవాబు దొరకని ప్రశ్నగానే ఉండొచ్చు. మనమైతే దేవుడు తన పరిశుద్ద గ్రంథమైన బైబిలు నందు వ్రాయించి, ఆయనను అందరికంటే అధికంగా హెచ్చించి, అట్టి అధికారం ఇచ్చినట్లు లేఖనాలు స్పష్టపరుచుట సుళువుగా గ్రహించగలం. యేసుక్రీస్తు అంతగా ఈ ప్రపంచాధిపత్యం సాధించుటకు కారణం పరలోకపు తండ్రి మరియు సృష్టికారకుడైన దేవుడేనన్నది మనకున్న బలమైన నమ్మకం.

ప్రపంచాధిపత్యానికై యేసుక్రీస్తు యుద్దాలు చేయలేదు. రక్తపాతాలు సృష్టించలేదు. లోక ప్రసిద్ధిచెందిన వ్యాపారవేత్తగా గాని, మహారాజుల కుటుంబంలో గాని జన్మించలేదు. **సామాన్యునిగా జన్మించారు. అసామాన్యునిగా జీవించారు.** దైవత్వం యెక్క సర్వ పరిపూర్ణతను మానవునిగా తనలో చూపించారు. ఈ లోకాన్ని తన ప్రేమ తత్వంతో జయించారు. ఆనాటి నుండి ఈనాటి వరకు, మరెప్పటికైనను అనేకమైన 'మానవ మనస్సు'లను జయిస్తూనే ఉంటారు. అది ఎవరూ ఆపలేని ప్రభంజనం.

ఈ ప్రపంచం అంతమయ్యే వరకూ ఆయన ప్రేమసామ్రాజ్యం విస్తరిస్తూనే ఉంటుంది. ఈ గెలుపు ఆయన లోకంలో జరిగే ఎటువంటి ఎలక్షన్లలో సాధించినది కాదు. అలా ఎలక్షనేగాని శకపురుషుడు బిరుదుకై పెడితే ఈ లోకం మత యుద్దాలతో ఎప్పుడో అంతమయ్యేదేమో! లోకంలో అనేక మతాలు, ఒకరంటే ఒకరికి పడదు. అలాగే ఏ రెండు దేశాల అభిప్రాయాలు ఏకీభవించవు.

## దైవకణం దొరికింది!



విశ్వసృష్టికి మూలాధారంగా భావిస్తున్న 'హిగ్స్ బోసన్' కణం కోసం సాగిస్తున్న 50 ఏళ్ల సుదీర్ఘ అన్వేషణలో భారీ మైలురాయిని దాటినట్లు స్విట్జర్లాండులోని ఐరోపా అణు పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు బుధవారం చరిత్రాత్మక ప్రకటన చేశారు. ఈ కణానికి పెట్టిన 'హిగ్స్ బోసన్' పేరులోని బోసన్‌ను భారతీయ సంతతికి చెందిన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త సత్యేంద్రనాథ్ బోస్ నుంచి తీసుకున్నారు. నిర్దిష్టంగా తేల్చేందుకు మరింత గణాంక సమాచారం అవసరమని పరిశోధన కేంద్రం సెర్న్ పేర్కొంది. ఆ గణాంకాలు దొరికేదెప్పుడు? విషయాన్ని తేల్చేది మరింకెప్పుడు?

## రాష్ట్రపతి ఎన్నికలో మారిన పార్టీల వైఖరి!



దేశ ప్రథమ పౌరుని ఎన్నిక రాజకీయపార్టీల ధోరణిలో మార్పును స్పష్టీకరించింది. కత్తులు దూసుకున్న పార్టీలే ఏకమయ్యాయి. ఓ రకంగా చెప్పాలంటే అనేకమందిని అయోమయానికి గురిచేశాయి. ఎవరు ఎందుకు కలిసారో చెప్పాల్సి వచ్చినప్పుడు నమ్మశక్యంకాని వివరణలిచ్చుకున్నాయి. ఆ వివరణలో సరైన హేతువు లేదన్నది ప్రజలకు స్పష్టమైంది. ఇదిలాగే సాగితే రాబోవు రోజుల్లో దేశ రాజకీయాలు మరిన్ని మార్పులకు లోనగుట ఖాయం అన్పించకమానదు. ఏ మార్పయినా ప్రజలకు మేలు చేసేదిగానే ఉండాలని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అదే జరిగితే ప్రజలకు అంతకంటే కావల్సిందేంలేదు. దేవుడట్టి స్థితిని మన దేశానికి తద్వారా రాష్ట్రానికి దయచేయాలని మనం ఐక్యభావంతో ప్రార్థించాలి. ఇది క్రైస్తవుల కోరిక. ఆ కోరికను మరింతమందికి చేరవేసేందుకే మా ఈ ప్రయత్నం.

## త్వరలో 7వ సంవత్సరాన క్రైస్తవనాడు

ఆగష్టు (16–31) 2వ పేపరుతో 7వ సంవత్సరంలో 'క్రైస్తవనాడు' ప్రవేశిస్తుంది. అందుకు 'దేవునికి స్తోత్రము'. ఆ ప్రత్యేక సంచికలో మీ ఆర్టికల్స్, అడ్వర్టైజ్‌మెంట్లు, పరిచర్య వివరాలు ఇచ్చి ఎప్పటివలే మమ్మల్ని ప్రోత్సహిత్సారని ఆశిస్తున్నాం. అలాగే మీ అభినందనలు తెలియజేయుటకు సంప్రదించండి. దేవుని(వాక్యాన్ని) గూర్చి అనేక మర్మగర్భసంగతులు మరిన్ని తెలియజేసేట్లు 'క్రైస్తవనాడు' కొరకు మీ అనుదిన ప్రార్థనల్లో గుర్తుంచుకోవాలని కోరుతున్నాం. – క్రైస్తవనాడు ఫ్యామిలీ



## డా. పాల్ దినకరన్ మీటింగులు సెప్టెంబర్‌లో!

వివరాలు వచ్చే సంచికలో

## రోజుకొక్క మాత్రతో హెచ్ఐవీ నియంత్రణ!

రోజుకొక్క మాత్రతో హెచ్ఐవీ బాధితులకు చిక్తిత్స అందించే విధానం త్వరలో అందుబాటులోకి వచ్చే అవకాశాలున్నాయి. నాలుగు ఔషధాలతో కూడిన 'క్వాడ్' అనే మాత్రను కొత్తగా రూపొందించారు. దీన్ని పరీక్షించగా ప్రస్తుతం విరివిగా వినియోగిస్తున్న రెండు మందులకన్నా చాలా మెరుగైన ఫలితాలు, తక్కువ దుష్ప్రభావాలు కలిగినట్లు తేలింది. ఈ తాజా మాత్రకు సంబంధించిన అధ్యయన వివరాలను 'ది లాన్సెట్' ప్రచురించింది. హెచ్ఐవీ బాధితులకు 'క్యాడ్' మంచి చికిత్స విధానమని పేర్కొంది. ఈ అంశంపై హార్వర్డ్ వైద్య పాఠశాలకు చెందిన ప్రముఖ అధ్యయన కర్త పాన్‌సాక్స్ మాట్లాడుతూ... "క్యాడ్‌కి సంబంధించిన అధ్యయన ఫలితాలతో ప్రస్తుతం హెచ్ఐవీకి ఇదే ఉత్తమ చికిత్స మార్గమని రుజువు చేశాయి" అని తెలిపారు.



## ఇందిరమ్మ బాట

రాష్ట్రంలో కొత్తగా చేపట్టనున్న 'ఇందిరమ్మ బాట' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి తూర్పుగోదావరి జిల్లా నుంచి ప్రారంభించనున్నారు. కార్యక్రమం కింద ప్రతీ వారం మూడు రోజులు జిల్లాల్లో పర్యటిస్తారు. ఒక రోజు ప్రభుత్వ సమీక్షలు, రెండోరోజు పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం, మూడో రోజు ఆకస్మిక తనిఖీలు చేపడతారని తెలుస్తోంది. ఈ కార్యక్రమంతోనైనా కాంగ్రెస్ రాష్ట్రంలో మరింత బలోపేతం అవుతుందోలేదోనన్నది చూడాల్సిందే!

<u>లోకోక్తి :</u> ఒకరిని అనుకరించడం ద్వారా మనిషి ఎప్పుడూ గొప్పవాడు కాలేడు. - శామ్యూల్ జాన్సన్



## మోసపు సాక్ష్యాలతో 'బురిడీ' కొట్టిస్తున్న 'పరవస్తు'?!

ఆగస్టు సంచికలో...

## సాగరకన్యల్లేవు!




సాగరకన్యలనేవి కేవలం కల్పితాలేనని, అలాంటి జీవులు ఏనాడూ ఉనికిలో లేవని అమెరికా జాతీయ సముద్ర, వాతావరణ సంబంధ పరిపాలన సంస్థ (ఎన్ఓఏఏ) ప్రకటించింది. సాగరకన్యలపై యానిమల్ ప్లానెట్ చానల్ మే నెలలో ప్రసారం చేసిన డాక్యుమెంటరీ నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. పౌరాణిక కల్పిత జీవులైన సాగరకన్యలు సముద్రగర్భంలో ఉండొచ్చనేది నిజంకాదని ఎన్ఓఏఏ పేర్కొంది. సగం మనిషి, సగం చేప ఆకారంతో కూడిన సముద్ర జీవులున్నట్టు ఇప్పటివరకు ఎలాంటి రుజువులూ దొరకలేదని తమ వెబ్‌సైట్లో వివరించింది. ప్రాచీన గ్రీకు పద్యం 'ద ఒడిస్సీ'లో సాగరకన్యల ప్రస్తావన ఉంది. ప్రాచీన చైనా, జపాన్, తదితర దేశాల్లో సాగరకన్యలను సముద్ర డ్రాగన్ల భార్యలుగా భావించేవారు. మన దేశంలోను దీనిపై ఎన్నో కథలున్నాయి. ఈ ప్రకటనతోనైనా మార్పు రావాలి.

## కోర్టు వ్యాఖ్యలు.. తీర్పులు

● కోర్టు ఉత్తర్వుల మేరకు పరిహారం చెల్లించని నిందితుడికి జైలు శిక్ష పడుతుందనే భయం ఉండాలి. లేకపోతే అందుకు సంబంధించిన ఉత్తర్వు ప్రభావం చూపించకపోవచ్చని సుప్రీంకోర్టు పేర్కొంది.

● మాదక ద్రవ్యాల వ్యసనం పెరుగుతుండటంపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. అధికారులు పట్టుకున్న మాదకద్రవ్యాలు తిరిగి మార్కెట్‌లోకి వెళ్లకుండా చూసుకోవాలని వాఖ్యానించింది.

● 'పేరు ప్రఖ్యాతులు జీవితంలో వెలకట్టలేని గొప్ప సంపద' అనింది న్యాయమూర్తులు జస్టిస్ దీపక్ వర్మ, జస్టిస్ దీపక్ మిశ్రాతో కూడిన ధర్మాసనం.




● సమాజంలో శాశ్వతంగా గుర్తుండిపోయే పనులు చేయాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జి. చంద్రయ్య, బి. చంద్రకుమార్ విద్యార్థులను ఉద్దేశించి చెప్పారు.

పావురం పరిశుద్ధాత్మ దేవుడా?! 2
క్రైస్తవ ముసుగులో మోసగాళ్లు... ధుర్బోధలు! 4
Shaping History Through Prayer and Fasting
ఇది మార్పుకు సమయం
వైయంసిఏ నేషనల్ ప్రెసిడెంట్‌గా రొలాండ్ విలియమ్స్ 6
ఆధ్యాత్మిక సమావేశములు

## 2013 జనవరిలో మరోసారి విశాఖ వస్తున్న బిషప్ రిటివి


5లో





## న్యాయమూర్తులు దైవానికి ప్రతినిధులు

న్యాయవ్యవస్థ పవిత్రమైంది. న్యాయమూర్తులు దైవానికి ప్రతి నిధులుగానే పని చేయాలి. అందుకు భిన్నంగా ఒకరిద్దరు చేసే పనులవల్ల ఈ వ్యవస్థపై ప్రజల్లో అపనమ్మకం ఏర్పడే అవకాశముంది. స్వల్పంగా ఉన్న వారి వల్ల వస్తున్న అపవాదుల్లో ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోంది. న్యాయ వ్యవస్థ పట్ల అందరికి నమ్మకం కలిగించే విధంగా పనిచేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి.వి. నాగార్జునరెడ్డి పేర్కొన్నారు.

<u>లోకోక్తి :</u> అపార్థం చేసుకునేదానిలో పదో వంతును అర్థం చేసుకోవడానికి ఉపయోగిస్తే ఎన్నో సమస్యలు మటుమాయమవుతాయి.




★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




*(మొదటిపేజీ తరువాయి...)*

ఐక్యరాజ్య సమితి ఉంది, కాని దేశాల మధ్య ఐక్యత కొరవడుతోందన్నది మనకు తెలిసిన నిజం.

ఐక్యత లేని దేశాలు గల ఈ ప్రపంచం యేసు క్రీస్తును గాని, మరెవ్వరినైనా గాని ఎలక్షను ద్వారా శాంతియుతంగా శకపురుషునిగా ఎన్నుకొనుట అసాధ్య మన్నది ఎంతైనా నమ్మదగిందే. అందులో ఎటువంటి సందేహమక్కరలేదు. శకపురుషునిగా కొన్ని దేశాలు ఒకరిని, మరికొన్ని దేశాలు ఇంకొకరిని ఎన్నుకోవాలంటూ కోరుట సహజం. అందుకు అవసరమైతే యుద్ధాలు చేసేందుకైనా వెనుకాడవన్నదీ నమ్మ దగిందే! అందువల్ల ఏ ఒక్కరిని శకపురుషునిగా ప్రపంచమంతా ఒప్పుకోవన్నది నిజం కాదంటరా? ఇది ఎవరూ కాదన లేని జగమెరిగిన నిజమని నాకన్పిస్తుంది. కాబట్టి యేసుక్రీస్తు శకపురుషుడుగా కీర్తించబడుటకు కారకుడు సర్వలోకానికి తండ్రియైన పరలోకపు దేవుడని బైబిలు చదివి గ్రహించిన క్రైస్తవులు గ్రహించగలరు. దేవుడిచ్చిన వాగ్దానాలు యేసుక్రీస్తులో నెరవేరుట బైబిలు చదివిన వారికి స్పష్టంగా తెలుస్తాయి. ఆయన గురించి బైబిలు ఇస్తున్న సాక్ష్యమేంటో చూడండి.

★ **క్రీస్తు యేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడై యుండి, దేవునితో సమానంగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకొనలేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపమును ధరించుకొని, తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను. అందుచేతను పరలోకమందున్న వారిలో గాని, భూమిమీద ఉన్న వారిలో గాని, భూమి క్రింద ఉన్న వారిలో గాని, ప్రతీవాని మోకాలును యేసు నామమున వంగు నట్లును, ప్రతీవాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును, దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతీ నామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను.**

అంతగా దేవుడు ఆయనను హెచ్చించి అధికారమిచ్చినట్లు నేటికి సుమారు 1900 సంవత్సరాల క్రితం వ్రాయబడిన బైబిలు వాక్యం మీరు చదివారు. దాని నెరవేర్పు ఈనాడు స్పష్టంగా లోకానికి కనబడుతుంది. యేసుక్రీస్తు మాటలు జీవం గలవి. వాటికి మరణం లేదు. ఆయన పలికిన మాటలుగా బైబిల్లో గల కొన్ని వచనాలను చూద్దాము.

★ **యేసు వారి యొద్దకు వచ్చి - పరలోకమందును భూమి మీదను నాకు సర్వాధికారము ఇయ్యబడి యున్నది.**

★ **నీకుమారుడు నిన్ను మహిమ పరచునట్లు నీ కుమారుని మహిమ పరుచుము. నీవు నీ కుమారునికిచ్చిన వారికందరికిని ఆయన నిత్యజీవము అనుగ్రహించునట్లు సర్వ శరీరుల మీదను ఆయనకు అధికారమిచ్చితివి. అద్వితీయ సత్య దేవుడవైన నిన్నును, నీవు పంపిన యేసుక్రీస్తును ఎరుగుటయే నిత్యజీవము.**

ప్రియులారా! ప్రభువైన యేసుక్రీస్తు ఈ లోకంలో జీవించి, మరణించి, మరణాన్ని జయించిన సజీవుడైన దేవుని కుమారుడని బైబిలు చదివిన వారికెవరికైననూ సులువుగా అర్థమవు తుంది. దాన్ని బట్టి ఆయనను మరణాన్ని శాసించినవారుగా గ్రహించగలం. కాబట్టి ఆయనను అంగీకరించిన మనం కూడా మరణం నుండి జీవానికి దాటి పోదుమని ఆయన మాటను బట్టి నమ్ముతున్నాం. నిత్యజీవానికి అనగా పరలోకపు దేవుని చెంతకు మనల్ని చేర్చే మార్గదర్శులని కూడా బైబిలు ఆయనను గురించి సాక్ష్యమిస్తుంది. అంతేగాని ఆయన మతస్థాపకులు కారని గ్రహించాలి. ఆయన మతాన్ని స్థాపించలేదు. దేవుని చెంతకు చేరే మార్గాన్ని, దేవుని మహిమను లోకానికి తెలియజేశారు. తన గ్రంథంలో మానవశాస్త్రాలకు అందని ఎన్నో గొప్ప సంగతులు వ్రాయించారు. అవి పరిశోధిస్తున్న విజ్ఞులు ఎందరో ఆయనకు సాక్షులుగా మారి లోకంలో జీవించినపుడు అది దేవుని జ్ఞానమేకాని మానవుని జ్ఞానం కాదని ఒప్పుకొనుట సామాన్యులకు ఆశ్చర్యమే. అట్టి బైబిలు కలిగిన వారిలో మనము ఉండుట ఎంతో ఆశీర్వాదం. అది క్రీస్తు నందు మనకు కలిగిన ఉచిత కృప మాత్రమే. అదే మనకు భాగ్యము. ఎందుకంటే....

★ **మనము క్రీస్తు వారము, క్రీస్తు దేవునివాడు**

పరిశుద్ధుడైన దేవుడు మానవులకు తన పరిశుద్ధ ప్రవక్తల ద్వారా వ్రాయించి ఇచ్చిన గ్రంథమే బైబిలని ఈ లోకము నమ్మునట్లు క్రైస్తవులు ప్రకటించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అది మత గ్రంథం కాదని, దేవుని జ్ఞాన గ్రంథమని ప్రకటిస్తూ ఆధారాలతో సహా నిరూపించుటకు ప్రతీ క్రైస్తవుడై బద్ధుడై ఉండాలి. అలా నిరూపించుటకు చదివే అవకాశమున్న క్రైస్తవులందరూ బైబిలును చదివి, ధ్యానించి, గ్రహించి, అనేకులకు బోధించే వారుగా ఉండాలి. కాలాన్ని బట్టి బోధ మారాలి. బోధ జ్ఞానయుక్తంగా ఉండాలి. అధికారం గల ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన బోధ అధికారం గలదై ఉండాలి. అనేకులకు ఆశ్చర్యం కలిగించేదిగా ఉండాలి. ఆయన బోధ అధికారము గలదని వ్రాయబడియున్న బైబిలు లేఖనం సదా మన హృదయంలో ప్రేరేపిస్తుండాలి.

అనేకుల బోధలు ఇప్పుడెలా ఉంటున్నాయో మనకు తెలిసిందే. అట్టివారు తమ బోధలు ఎంత వేగిరంగా మార్చుకుంటే అంత మంచిదని గ్రహించాలి. మన బోధలు వినేవారికి ఆలోచింపజేసేవిగా ఉండాలి. మన బోధను గూర్చి ఒక్కరు ఆలోచించిననూ మనం క్రీస్తుకు ఒక ఆత్మను సంపాదించిన వారమే అవుతాము. ప్రభువు చిత్తము నెరవేర్చుటలో మన వంతు పని మనం చేసి ముగిద్దాం. పరలోకానందములో పాలుపంచుకుందాం.

ఆయన స్థాపించిన పరలోకరాజ్యం శాశ్వతమైనది. ఆరాజ్య వారసులమై ఈ లోకంలో జీవించుట యేసుక్రీస్తు మన కిచ్చిన గొప్ప భాగ్యం. మన జీవితాంతం ఆ భాగ్యాన్ని కాపాడుకొందాం.

★ **సకల జనులును రాష్ట్రములును ఆయా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయన కీయబడెను. ఆయన ప్రభుత్వం శాశ్వతమైనది. అది ఎన్నటికిని తొలగిపోదు; ఆయన రాజ్యము ఎప్పుడును లయము కాదు.**

పై వాక్య ప్రకారం క్రైస్తవులమైన మనం దేవుని అధికారాన్ని ఒప్పుకుంటూ లోబడుతున్నాం. దేవుడే మానవ రాజ్యాలకు అధికారి. ఆయనే పరిపాలకుడు. ఆయన ఇష్టమే నెరవేర్చుకొనువాడని మనం దేవుని గూర్చి ఘంటాపథంగా ప్రకటిస్తున్నాం. అదే మనకు ఆశీర్వాద కారణమని బైబిలు బయల్పరుస్తున్న సత్యం మనకెంతో ఆధరణ కల్గిస్తుందనుట నిర్వివాదాంశం.

**శకపురుషుడు బిరుదును గూర్చి ప్రపంచ వ్యాప్తంగా ఎన్నికలొస్తే ఆ ఎన్నికల్లో యేసుక్రీస్తు గెలవగలరని మీరు నమ్ముతున్నారా? ఎట్టి పరిస్థితుల్లోను గెలవరని నాకన్పిస్తుంది. దానిక్కారణం.... గతంలో జరిగిన ఓ సర్వే యేసుక్రీస్తుకు నాల్గవ స్థానం ఆపాదించినట్లు అప్పట్లో కొన్ని పత్రికలు ప్రకటించాయన్నది గమనార్హం.**

# దైవోద్దేశాలను మరుగుజేసి క్రైస్తవ్యానికి నష్టం కల్గించేవి ధుర్భోధలూ... తప్పుడు సిద్ధాంతాలే

## పావురం పరిశుద్ధాత్మ దేవుడా?!

ధుర్బోధలూ... తప్పుడు సిద్ధాంతాలే క్రైస్తవ్యానికి బహునష్టం కల్గిస్తుందన్న సంగతి బైబిల్లో పట్టున్న వారికి సుళువుగానే తెలుస్తుంది. బైబిల్లో అందరికీ అంత పట్టుండదుగా! అందుక్కారణం? బైబిల్లోగల దైవోద్దేశాలను ఎరిగేందుకు బైబిలును క్షుణ్ణంగా పరిశీలించి చదివి గ్రహించకపోవుటయే. అలా చదివి గ్రహించాలన్న బోధలు సంఘాల్లో విన్పడవు.. కన్పడవు. సంఘాల్లో అత్యధిక శాతం బోధలు 'కథలు' చెప్పడానికే వినియోగించుట మనం చూడగలుగుతున్నాం. ఆ 'కథలు' ఎవర్నైనా ఆలోచింపజేయుగలవా అంటే అవన్నీ 'సత్యదూరంగానే' ఉంటాయి. లోకానికి సంబంధించిన లౌక్యంతోనే 'ఆయా కథలు' నింపబడి ఉంటాయి. 'పరలోకానికి' సంబంధించిన విషయాలేవీ ఆయా కథల్లో మచ్చుకైనా కానరావు. ఇది కడు ధౌర్భాగ్యం. ఇలాంటి ధుర్బోధలవల్ల క్రైస్తవ్యానికి కలిగే నష్టం అంతింతని చెప్పలేం. అందుకెన్నో ఉదాహరణలున్నాయి. వాటిని ఒక దాని తర్వాత ఒకటొకటిగా ఇవ్వసంకల్పించాం. ఆయా బోధలవల్ల 'సత్యము' (వాక్యము) ఎంతలా అసత్యంగా మార్చబడిందో అందరూ ఎరగాలన్నదే మా ఆరాటం... పోరాటం. ఎప్పటికైనా నిలచేది, మమ్మల్ని ఆ పోరాటంలో గెలిపించేది 'సత్యమే' అన్నది బాగుగా ఎరిగినవారం.

**అసత్యము :** పావురం పక్షిజాతిలో ఓ పక్షి. ఇది అందరికీ తెలిసిన నిజం. కానీ క్రైస్తవ్యంలో బోధింపబడుతున్న తప్పుడు బోధలవల్ల అది 'పరిశుద్ధాత్మ దేవుడయింది'. అనేకుల మస్తిష్కాలలో నిండుకుంది.. పూజింపబడుతుంది కూడాను.

**సత్యము :** పరిశుద్ధాత్మ పావురమని బైబిల్లో ఎక్కడాలేదు. దేవుడలా లేఖనాల ద్వారా చెప్పలేదు. పరిశుద్ధాత్మ దేవుడు ఓ పక్షికాదు.. కానేరడు! ఓ పక్షి దేవుడు అనుటతగదు సుమా!

పరిశుద్ధాత్మ దేవుడు పావురమని భ్రమలో ఉంటూ పావురాన్నే పరిశుద్ధాత్ముడని భావించేవారు ఇకనైనా మారాలి. దేవుడు 'ఓపక్షి' కాదని ఎరగాలి. అలా బోధించే లేక చిత్రాలలో చూపించే ప్రతివారు ధుర్బోధకులే. వారిని నిలబెట్టి ప్రశ్నించే స్థితికి విశ్వాసులందరూ రావాలి. అపుడే దేవునివాక్యం ఉన్నదున్నట్లు చెప్పేందుకు ఆయా బోధకులు ఇకనుంచైనా బైబిలును 'పరిశోధిస్తూ' చదువుతారు. **ఈ విషయంపై సందేహాలుంటే 'క్రైస్తవనాడు' విశాఖ కార్యాలయానికి వ్రాయుగలరు. వచ్చే సంచికలో మరో ధుర్భోధ...దాని వల్ల క్రైస్తవ్యానికి కలిగే నష్టం తెలియజేస్తాం. తర్వాతి దినాల్లో అట్టి బోధకుల ఫోటోలతో సహా వివరిస్తాం.**

**- బ్రదర్ వైకెయార్**

## చాకిరేవు

**-ఎడిటర్**

# సహవాసము ఎవరితో ?

***ప్రియులారా !***

నేటి దినాల్లో కొందరు క్రైస్తవ విశ్వాసులు ఒకరికొకరు ఎదురైతే వారు మాట్లాడే మొదటి మాట 'బ్రదరూ ఆదివారము మీరే చర్చికి వెళ్తున్నారు?' ఈ ప్రశ్నకు అవతలివారు మేము ఫలానా సహవాసమునకు వెళ్తున్నాము అని బదులిస్తారు. ఫలానా అని నేను వ్రాయుటకు కారణం ఎవరి పేరు వ్రాసినా వారిని ఎత్తిచూపించి నట్లవుతుంది. అందువలవ పేరు వ్రాయలేదు గమనించగలరు. ఎందుకంటే ఇది విశ్వాసులందరికి బాగుగా తెలిసిన విషయమే ! అటువంటి వారి కోసమే ఈ వివరణ. చదివి బలపడి ప్రభువులో అనగా వాక్యంలో ఎదగండి. అప్పుడు మీరు దేవుని సహవాసము చేయువారమని కచ్చితంగా చెప్పగలరని నా నమ్మకం. భూమిపై మన బ్రతుకుకాలంలో మనందరి సహవాసం ఎవరితో అని బైబిలునందు చూసి గ్రహించుకుందాము.

★ **మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతో కూడను వున్నది.**

పై దేవుని మాట మీరు చదివి గ్రహించారనే నమ్ముతున్నాను. దేవుని మాటలకు వ్యతిరేకంగా మాట్లాడుట మనకు న్యాయమా? అలోచించండి .

మీరలా మాట్లాడితే మీకు తెలియకుండానే వాక్యవ్యతిరేకులై దేవుని ఉగ్రతకు పాత్రులవగలరు జాగ్రత్త సుమా! ఇంతవరకు మీరు తెలియక అలా 'వారి' సహవాసమని, 'వీరి' సహవాసమని వ్యక్తుల పేర్లు చెప్పినవారు

గా ఉంటే ఇది చదివిన తరువాతైనా మారాలి. ఎల్లప్పుడు ఉన్నవాడైన పరలోకపు తండ్రి మరియు ఆయన కుమారుడైన యేసుక్రీస్తు సహవాసులమని చెప్పుకొనుటకు మీరు ఇష్టపడి సిద్ధపడాలి.



మానవులెంతటివారైననూ మరణానికి పాత్రులే! అటువంటి మరణపాత్రులైన, అస్థిరమైన, యాత్రికులైన మానవ సహవాసకులమని మనము చెప్పుకొనుట ఎవరికీ తగదు. ఈ విషయమై భవిష్యద్ జ్ఞానము గల దేవుడు మనపై గల తన అపారప్రేమను కనబరిచి, రక్షించుకొని తన చెంతకు మనలను చేర్చుకొనుటకు వ్రాయించిన మరొకవచనం...

★ **మన ప్రభువైన యేసుక్రీస్తును తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మదగినవాడు**

మనందరమును యేసుక్రీస్తు సహవాసము గలవారమని లేఖనాలు చెప్తుంటే అనేకులు అవి గ్రహించక 'వారి' పేరు, 'వీరి' పేరు చెప్పుకుంటూ 'ఆ సహవాసము', ఈ సహవాసము అని చెప్పుట బైబిలుకు (యేసుక్రీస్తు) కు వ్యతిరేకము కాదంటారా ? ఆలోచించండి. ఎందుకంటే పౌలు కొరింథీయులకు పరిశుద్ధాత్మ సహాయంతో తన మొదటి పత్రిక వ్రాస్తూ...

★ **మీలో ఒకడు నేను పౌలువాడను, ఒకడు నేను అపొల్లోవాడను, మరియొకడు నేను కేఫావాడను, ఇంకొకడు నేను క్రీస్తువాడనని చెప్పుకొనుచున్నారని నా తాత్పర్యము.**

అపొస్తులుడైన పౌలు యేసుక్రీస్తు దర్శనం పొంది ప్రత్యేకంగా అన్యులకు సువార్త అందించుటకు ప్రభువుచే ఏర్పరచబడి , అందరి కంటే కడపటి వాడైననూ శిష్యులందరి కంటే ఎక్కువ ప్రాశస్త్యం పొందినవాడని గ్రహించగలం.

దేవునిచే ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న పౌలు ప్రభువుకోసం ఎంతగా శ్రమించారో చెప్పక్కర్లేదు. కాబట్టే శిష్యులందరికంటే పౌలును దేవుడు అధికంగా వాడుకున్నట్లు చూడగలం. కాబట్టే ఎక్కువ పత్రికలు ప్రభువు తోడ్పాటుచే వ్రాసినట్లు బైబిలునందు చూస్తాం. అయినా సరే ఆనాటి విశ్వాసులు, శిష్యులు, ప్రజలు పౌలువాడు, అపొల్లో వాడు,కేఫా వాడు, క్రీస్తువాడు అని వ్యక్తులపేర్లతో సహవాసకులమని చెప్పొద్దని లేఖనం ద్వారా దేవుడు మనకు తెలియజేసారు. కాబట్టి లేఖనంలో చెప్పబడిన వారికంటే మనం అధికులమా? అట్లనరాదు. వారి పేర్లు జీవగ్రంథంలో శాశ్వతంగా లిఖించబడి నేటికినీ అనేకులచే చదువబడుచున్నాయి. అంతటి ఆధిక్యత వారు ప్రభువు వలన పొందారనే విషయం క్రైస్తవులు ఎరుగనిది కాదు. వారి తగ్గింపు స్వభావమే వారిని హెచ్చించింది. ఇది ప్రభువు తన శిష్యులకిచ్చిన వాగ్దానం. క్రైస్తవులమైన మనందరము సహోదరులుగా జీవిస్తూ మనలను మనము తగ్గించుకుంటూ ప్రభువు ఇచ్చు అధిక్యతను పొందుటకు సిద్ధపడాలి. దేవుడు మనందరకును అటువంటి స్వభావము దయచేసి నడిపించాలని ప్రార్థించాలి. మనమందరమును ఇప్పుడు క్రీస్తుతో (బైబిలు) సహవాసము చేస్తూ మరణం తరువాత తండ్రియైన దేవునితో సహవాసము (కలిసి నివసించువారిగా) చేయువారిగా ఉండాలి. వ్యక్తుల పేర్లతో సహవాసం చేయరాదు. అదెన్నటికీ తగదు. ఇంత చదివిన తరువాత వ్యక్తుల పేర్లతో సహవాసము చేస్తున్నామని చెప్పుకునేవారు ఇకపై అలా చెప్పరనే నేను భావిస్తున్నాను. దేవుని మాటలకు మీరు విలువ ఇచ్చి లోబడ తారని ఆశిస్తున్నాను. ఈ విషయమై ఇంకొక వచనం...

★ **" ఒకడు పౌలువాడను, మరియొకడు నేను అపొల్లోవాడను అని చెప్పునప్పుడు మీరు ప్రకృతి సంబంధులైన మనుష్యులు కారా ? అపొల్లో ఎవడు ? పౌలు ఎవరు ? పరిచారకులే గదా ! ఒక్కొక్కరికి ప్రభువు అనుగ్రహించిన ప్రకారము వారి ద్వారా మీరు విశ్వసించితిరి.నేను నాటితిని, అపొల్లో నీళ్లు పోసెను. వృద్ధి కలుగుజేసినవాడు దేవుడే ! కాబట్టి వృద్ధి కలుగజేయు దేవునిలోనే గానీ నాటు వానిలోనైననూ, నీళ్లు పోయువాని లోనైననూ ఏమియూ లేదు. నాటువాడును, నీళ్లు పోయువాడును ఒకటే !**

ప్రియులారా! విశ్వాసులను ఆయనే ఏర్పాటు చేసుకొని అనేకుల ద్వారా ఆయన్ని మరింత విశ్వసించునట్లు వాక్యాన్ని బోధింపజేస్తున్నది దేవుడే. వృద్ధి చేస్తున్నదీ దేవుడేనని వ్రాయబడిన పై వాక్యభావం ద్వారా మీరు అర్థం చేసుకున్నారని నమ్ముతున్నాను.

మన బ్రతుకు కాలంలో ఆ వృద్ధిని అందరికి తేటగా కన్పరచాలి. ఇది దేవుని కోరిక. ప్రభువునందు అనగా వాక్యమందు దినదినం మనల్ని బలపరచు కొంటూ క్రైస్తవులముగా సంపూర్ణులగుటకు సాగిపోదము. దేవుడు మనకు అట్టి సహాయం దయచేయునుగాక.

-ఆమెన్ (అట్లువును గాక)




**జూలై 1**

❖ క్రీ.శ. 1852లో దేశంలో పోస్టల్ స్టాంపుల వినియోగం సింధ్ ప్రాంతంలో మొదలైంది.

❖ క్రీ.శ. 1964లో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఐడీబీఐ) స్థాపన.

**జూలై 3**

❖ క్రీ.శ. 1928లో ప్రపంచంలోనే మొదటిసారిగా లండన్‌లో టీవీప్రసారాలు రంగుల్లో ప్రసారమయ్యాయి.

**జూలై 4**

❖ క్రీ.శ. 1776లో బ్రిటన్ సార్వభౌమాధికారానికి వ్యతిరేకంగా జార్జివాషింగ్టన్ నాయకత్వంలో పోరాడిన అమెరికన్లు స్వాతంత్ర్యం సంపాదించుకున్నారు.

❖ క్రీ.శ. 1897లో మన్నెం వీరుడు అల్లూరి సీతారామరాజు జననం.

**జూలై 5**

❖ క్రీ.శ. 1947లో భారతదేశానికి స్వాతంత్ర్యాన్నిచ్చే విషయమై రూపొందించిన బిల్లు బ్రిటన్ పార్లమెంటులో చర్చకు వచ్చింది.

❖ క్రీ.శ. 2005లో మువ్వన్నెల జెండాను ఒంటిపై ధరించేందుకు ఉన్న నిబంధనలను ఎత్తివేస్తూ కేంద్ర మంత్రిమండలి నిర్ణయం తీసుకుంది.

**జూలై 6**

❖ క్రీ.శ. 1885లో కుక్కకాటుకు లూయీపాశ్చర్ మందు(యాంటీరేబిస్ వ్యాక్సిన్) కనుగొన్నారు. పశువుల నుంచి మనుషులకు వ్యాపించే వ్యాధులను జోనసెస్ వ్యాధులంటారు. అలా సంక్రమించే రేబిస్‌ను అరికట్టేందుకు పాశ్చర్ వ్యాక్సిన్ కనుగొన్న సందర్భంగా ఈ రోజును 'వరల్డ్ జోనసెస్ డే' గా జరుపుకొంటారు.

**జూలై 8**

❖ క్రీ.శ. 1497లో భారతదేశానికి సముద్ర మార్గం కనిపెట్టేందుకు పోర్చుగల్ నావికుడు వాస్కోడగామా నాలుగు నౌకలతో లిస్బన్ రేవు నుంచి బయలుదేరాడు.

**జూలై 10**

❖ క్రీ.శ. 1938లో అమెరికన్ కోటీశ్వరుడు హోవార్డ్ హ్యూగ్స్ 91 గంటల్లో విమానంలో ప్రపంచాన్ని చుట్టొచ్చి రికార్డు సృష్టించాడు.

**జూలై 11**

❖ క్రీ.శ. 2006లో ముంబై సబర్బన్ రైళ్లలో జరిగిన ఏడు వరస పేలుళ్లలో 181 మంది ప్రయాణికులు అసువులుబాశారు. మానవతా హృదయంతో స్పందించిన జనం కులమత భేదాలు లేకుండా బాధితులను ఆదుకుని తీవ్రవాదుల చర్యకు చెంపపెట్టు సమాధానమిచ్చారు.

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 6 సంచిక :18 2012 జూలై 1-15

# సామర్థ్యం.. సద్వినియోగం



ప్రతివారు తమ సామర్థ్యత సద్వినియోగమవాలని కోరుకుంటారు. సద్వినియోగమైతే కీర్తి ప్రతిష్ఠలు ఇనుమడిస్తాయన్నదే దానిక్కారణం. కీర్తి ప్రతిష్ఠలు తమ బ్రతుకులను లోకాన అత్యున్న స్థానానికి తీసుకెళ్లేందుకు ఉపకరిస్తాయని అనేకులు నమ్ముతారు. ఏదైనా సంపాదించుట ఎంతకష్టమో దాన్ని కాపాడుకొనుట మరింత కష్టమన్న వారూ లేకపోలేదు. తమకున్న సామర్థ్యాన్ని సక్రమంగా వినియోగించుకోలేనివారే లోకాన చతికిలబడతారు. మరికొందరైతే తమకున్న సామర్థ్యం తమకేగాక మరెవరికీ ఉపయోగపడేట్లుండరు. ఇది చాలా ధౌర్భాగ్యస్థితి. అట్టివారు జీవితంలో దినదినానికి తామెంత దిగజారిపోతున్నామో కూడా గుర్తించరు. క్రైస్తవుల్లో చాలామంది బైబిల్లోగల సంగతులను మరింత తెల్సుకొనేందుకు రకరకాల కాలేజీలు, యూనివర్సిటీల పేరున వెలసిన వాటిలో చేరుతుంటారు. ఏదో అయిందనిపిస్తుంటారు. వారు ఓ సర్టిఫికెట్ వీరికిస్తారు. అంతటితో సరి. సర్టిఫికెట్స్ 'లోకాన' దేనికీ పనికిరావు. ఎందుకంటే అవిచ్చే ఎన్నో సంస్థలకు విలువే ఉండదు. కొన్నిటికి ఉన్నాయన్నా అవి 'సంఘాల్లో' పనిచేస్తూ 'జీతాలు' తీసుకొనేందుకే తప్ప మరిదేనికీ పనికిరావు. అది కూడా ఆ సంఘ పెద్దల దయాదాక్షిణ్యాలపైనే ఆధారపడి ఉంటాయి. ఇలా ఎందరో సేవకులన్పించుకుంటున్న వారు ప్రతి ప్రాంతంలోనూ ఆయా సంఘాల్లో కన్పిస్తారు. వారికున్న 'సామర్థ్యం' ఎవరికి ఉపయోగపడినట్లు? సామర్థ్యం ఉపయోగపడుటన్నది ఒక్క సేవకుల జీవితాల్లోనే కాదు 'క్రైస్తవుల్లో' అందరికీ వర్తిస్తుంది. ప్రతివారు తమకున్న 'సామర్థ్యం' దేవునిలో ఏపాటి సానబెట్టబడుతుంది? లోకానికి ఎంతగా ఉపకరిస్తుంది? అన్నది చూచుకొంటుండాలి. ఎందుకంటే.. మనకు సామర్థ్యమనుగ్రహించువారు దేవుడే అని బైబిలంటోంది.

★ **ఒకడు బోధించినయెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను. ఒకడు ఉపచారము చేసినయెడల దేవుడు అనుగ్రహించు 'సామర్థ్యము నొంది' చేయవలెను.**

దైవచిత్తానుసారంగానే మనకున్న 'సామర్థ్యం' లోకానికి వెల్లడవాలి. అనేకులను దేవుని చెంతకు నడపాలి. దేవునిలో మన బ్రతుకు లోకానికి కడవరకూ సద్వినియోగమవాలి, ఆదర్శవంతమవాలి.

వై.కె.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

**ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.**

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.

పాఠకులకో అవకాశం!

మీరు కూడా మీకు తెలిసిన బైబిలు సంగతులు మానవ విజ్ఞానంతో నరిపోల్చుతూ వ్రాసి పంపితే మీ ఫొటోతోబాటు ప్రచురించగలం. అందరూ తప్పక ఈ అవకాశాన్ని వినియోగించు కోగలరు. -ఎడిటర్

'క్రైస్తవనాడు' ప్రారంభం నుంచి ఈ శీర్షిక వస్తోంది. అనేకుల కోరికపై అప్పట్నుంచి మరలా వీలును బట్టి ఇవ్వ సంకల్పించాం. 'దేవుని జ్ఞానం-మానవ విజ్ఞానం' పై మీరు పంపిన వాటిని వెంటనే ప్రచురించగలం. మొదటి అవకాశం పాఠకులైన మీదే సుమా! తొలి 'క్రైస్తవనాడు' పేపర్లో ఇచ్చిందే మరలా మరోసారి ఇక్కడిస్తున్నాం.

ఇప్పటికి సుమారు మూడువేల ఎనిమిది వందల సంవత్సరాల క్రితం చెప్పబడిన మాటలుగా బైబిల్లో ఈ క్రింది వాటిని చూడగలం. ఆ మాటలు, మానవ విజ్ఞానంలో వాటి నెరవేర్పు ఇకపై వరుసగా చదవండి.. బైబిలు ద్వారా మనకట్టి భాగ్యాన్నిచ్చిన దేవుని స్తుతిద్దాం... 'దేవునికి స్తోత్రము'.

★ **మనుష్యులు చీకటికి అంతము కలుగజేయుదురు.**

పై మాట నేటి మన జీవితాలలో అక్షర సత్యంగా నిరూపించబడింది. రాత్రివేళలలో మనుష్యులు పగటి వలే పని చేసుకొనునట్లును, రాత్రివేళలలో క్రీడా కార్యక్రమాలు జరుగుట మనకు తెలుసు. విద్యుత్తు కనిపెట్టిన కొన్నాళ్లకు మానవులు అటువంటి వెలుగునిచ్చే దీపాలను కనిపెట్టిన తరువాత ప్రపంచ జీవిన విధానమే మారిపోయింది. దేవుని గ్రంథంలో వ్రాయబడిన పై మాట చూసి ఆ రోజులలో వారు ఎంతో ఆశ్చర్యపోయి ఉండవచ్చు. అప్పటికి వారు ఆ మాట నెరవేర్పు చూడలేదు. ఆ మాట ఇప్పుడు మన జీవితాలలో నెరవేరింది.

★ **జనులు తిరుగు స్థలములకు చాలా దిగువగా మనుష్యులు సొరంగము త్రవ్వుదురు.**

ఈ రోజు బంగారమైన, వెండైన, మరేలోహమైనా, ఆఖరుకు బొగ్గైనా మనకు లభించాలంటే సొరంగాలు త్రవ్వి తీయవలసిందే కాని భూమిపై అవి లభించవు. అలాగే రైళ్లు, వాహనాలు సుళభంగా ప్రయాణించేట్లున్న భూగర్భ మార్గాలూ ఉన్నాయి. అంతేందుకు భూగర్భంలోనే భవనాలు నిర్మిస్తున్నట్లు వింటున్నాం. ఈ మధ్యే దైవకణం దొరికిందన్న మాట మనం తరచూ వింటున్నాం. అందుకోసం కూడా ఓ మహానగరం క్రింద 28కిలోమీటర్ల వ్యాసార్థంలో వృత్తాకారంగా ఓ సొరంగమే నిర్మించారు. దైవకణం కోసం పరిశోధనలు చేస్తున్నారు.

★ **నీళ్లు ఓడిగిలిపోకుండా వారు జలధారలకు గట్టు కట్టుదురు.**

పై మాటకు ప్రత్యక్ష సాక్ష్యాలు నదులపై నిర్మించే డ్యాములే. వాటి నిర్మాణాల వల్ల మనకు త్రాగునీరు, సాగునీరు లభ్యమగుట మనమెరిగిందే. రకరకాల ప్రవాహాల ద్వారా వచ్చే నీరంతటిని ఓ చోట సమకూర్చే ఆ డ్యాములు అనేక చోట్ల పర్యాటక ప్రాంతాలుగా కూడా అభివృద్ధికి నోచుకుంటున్నాయి.

వచ్చే సంచికలో మరికొన్ని...!

భవిష్యత్తు ఎవరూ చెప్పలేరు. అది దేవుడే చెప్పగలరన్నది ఆధ్యాత్మికుల నమ్మకం. కాబట్టి భవిష్యత్తుకు సంబంధించిన అనేక విషయాలు ఆనాడే దేవునిచే చెప్పబడ్డాయి. వాక్య రూపాన అవి మనకి బైబిల్లో కన్పడుతున్నాయి. వాటిని నిరంతరం చదివి ధ్యానించుట దేవుని తెలియజేస్తుంది.. ధన్యతనిస్తుంది. అందుకే మా ఆరాటం. బ్రతుకు పోరాటం. దేవుడే పూజార్హుడు. 'దేవునికి స్తోత్రము'. -బ్రదర్ వై.కనకరాజు

**గమనిక :**
మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

Head Office : 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. 9490266640, 9346960601
Branches : MEDAK (SADASIVPET) HYDERABAD
SKLM & EAST GODAVARI (SAMALKOT)
e-mail : christavanaadu1@yahoo.co.in/ christavanaadu@gmail.com / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు ఉచితం! చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

'క్రైస్తవనాడు' మరింత విస్తరించేట్లు మీ అనుదిన ప్రార్థనల్లో గుర్తుంచుకోమనవి. అలాగే మీ స్నేహితులకు పరిచయం చేయగలరు. మీ మీ సేవాపరిచర్య వివరాలు తెలిపి ప్రచురించుకోగలరు.

## సాక్ష్యం - 'మోసం'.. బ్రతుకు - 'హేయం'!

ఇదేనా క్రైస్తవజీవితమంటే?! క్రీస్తు ఇలానే బ్రతకమన్నారా? ఎన్నటెన్నటికీ కాదు. క్రీస్తు బ్రతకమన్నది మనల్ని క్రైస్తవులుగా. అనగా క్రీస్తులుగా. అవును, మనలో ప్రతివారూ లోకానికి ఒక క్రీస్తుగా కన్పడాలి. అదే క్రైస్తవ్యమంటే. బైబిలు ద్వారా దేవుడు మనకిచ్చిన ఆజ్ఞది.

★ **'ప్రేమ'గలిగి 'సత్యము' (వాక్యము) చెప్పుచు 'క్రీస్తువలె' ఉండుటకు, 'మనమన్ని విషయములలో' ఎదుగుదము.** దాన్నెన్నడూ మరువరాదు. ఆచరణలో దినదినం చూపేందుకు ప్రయత్నించాలి. ఆ ఆచరణే యేసుక్రీస్తుకు సాదృశ్యంగా మనల్ని లోకానికి చూపుతుంది.

**అవునా? కాదా?**

**దొంగసాక్ష్యాలు చెపుతూ తమ పబ్బంగడుపుకునేవారిని నిలబెట్టి ప్రశ్నించండి. సంచలన వివరణలతో ఆశ్చర్యకర సంగతులను మీ ముందుకు తేబోతున్నాం.. తెస్తున్నాం. ఇప్పటికే ఎన్నో తెచ్చాం. నిజానిజాలు తెల్సుకొనేందుకు వాటిని మీరూ పరీక్షించాలని కోరుతున్నాం. -క్రైస్తవనాడు**

## కాళహస్తిలో... సంపూర్ణ రాత్రి ప్రార్థన



పాస్టర్ శివ శంకర్ లాజరస్

పాస్టర్ శివ శంకర్ లాజరస్ సాక్ష్యం ప్రసంగంతో కాళహస్తిలో పాస్టర్ కె. సుందర్‌రాజు ఆధ్వర్యంలో సంపూర్ణ రాత్రి ప్రార్థనాకూటమి జరిగింది. ఈ కూటమిలో కాళహస్తి పరిసర ప్రాంతాల్లోనున్న కాపర్లెందరో పాల్గొన్నారు. ఉదయం నుండి మరునాడు ఉదయం వరకు జరిగిన ఈ కూటమిలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలుగకుండా పాస్టర్ కె. సుందర్ రాజు చూచుకున్నారు.




పాస్టర్ కె. సుందర్ రాజు



సంపూర్ణ రాత్రి ప్రార్థనలో పాల్గొన్న కాపర్లు, విశ్వాసులు

## గాజువాకలో గుడ్ న్యూస్ ఫెస్టివల్స్






సభపై బిషప్ మోహన్‌రావు, బైబిల్ సొసైటి ప్రెసిడెంట్ పి.యన్.రావు, డా॥ శ్యామ్‌సన్, కన్వీనర్ పాస్టర్ ఆనంద్‌కుమార్ మరియు తదితరులు

2012జూన్ 10-12 తేదీలలో గుడ్‌న్యూస్ ఫెస్టివల్స్, ప్రిన్స్ ఆఫ్ పీస్ మినిస్ట్రీస్, కన్వీనర్ పాస్టర్ కె.ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో దేవుని మహిమార్థముగా జరిగాయి. కేరళ రాష్ట్రం నుండి విచ్చేసిన బ్రదర్ అనూ జాకబ్ సభలలో ప్రసంగించారు.

మొదటి దినము దేవుని ప్రత్యక్షత గురించి, రెండవ దినము నాయీను గ్రామంలో అద్భుతం గురించి, మూడవ దినము అబ్రహాము విశ్వాసము గురించి మాట్లాడారు. చివరి రోజు బోరున కురిసిన వర్షాన్ని సహితం లెక్క చేయక ప్రజలు దేవుని వాక్యం విన్నారు. గాజువాక పరిసర ప్రాంతాల నుండి అనేకులు హాజరయ్యారు. స్థానికంగా అనేక దైవజనులు, సంఘకాపరులు పాల్గొని సహకరించారు. సమస్త మహిమ దేవునికే చెందాలని నిర్వాహకులు ఆశించారు.

**టిప్స్ :** ➤ **వంటకాల్లో ఉప్పు ఎక్కు వైతే ఓ పని చేయండి. బంగాళదుంపను రెండు ముక్కల్లా కోసి కూరలో వేసేయండి. ఆలూ అధిక ఉప్పును ఇట్టే పీల్చేసుకుంటుంది.**

➤ **క్యారెట్లు, పచ్చిబఠాణీ, బీట్‌రూట్ లేదా మొక్కజొన్న ఉడికిస్తున్నప్పుడు చిటికెడు పంచదార చేర్చడం మరువకండి. కూరల రంగు, వాసన అలాగే నిలిచి ఉంటుంది.**

**లోకోక్తులు:** ● **చేయబోయే పనిని గురించి తెలుసుకోవడమే వివేకం. ఎలా చేయాలో తెలుసుకోవడమే నైపుణ్యం. పూర్తి చేయడమే సామర్థ్యం.**

● **దొంగలు కూడా దోచుకెళ్లడానికి చేతకాని సంపద నీలోని విద్య మాత్రమే.**

# శ్రీమతి లిల్లీ ఐజక్ ప్రభువునందు నిద్రించారు!



విశాఖలో అపొస్తలిక్ ఫేయిత్ హోమ్ వ్యవస్థాపకులు అపొ. యనమల ఐజక్ శ్రీమతి లిల్లీ ఐజక్ ప్రభువునందు నిద్రించారు. ఆమె గత మూడేండ్లకు పైగా శారీరకంగా అస్వస్థులుగా ఉన్నారు. రెండేండ్ల నుంచి మంచంపైనే ఉండిపోయారు, తుదకు జూన్ 13న ఆమె శాశ్వతంగా ఈ లోకాన్ని వీడారు. ప్రస్తుతం సంఘారాధన జరుగుతున్న పరిసర ప్రాంతాల్లోనున్న విశ్వాసులను ప్రభువులో బలపరుస్తూ ఆమె తన భర్తతో కలిసి సేవలో ఉండేవారు. అందువల్ల అక్కడి విశ్వాసుల్లో ఆమెకో ప్రత్యేక స్థానముందని ఆ సంఘస్థులు సాక్ష్యమిస్తుంటారు.



అపొ. యనమల ఐజక్ దంపతులు

తన ఇద్దరు కుమారుల వివాహాలను చూచారామె. వచ్చిన కోడళ్లనుబట్టి ఆమె ప్రభువును ఎంతగానో స్తుతించేవారని చెబుతుంటారు. ఆమె లేని సేవను ఊహించలేమంటూ సంఘస్థులు విచారం వ్యక్తపరుస్తున్నారు. అపొ. యనమల ఐజక్ మరియు వారి కుమారులు రాబోవు దినాల్లో సేవను ఏ విధంగా చేయనున్నారో చూడాల్సిందేనంటున్నారు.

***'క్రైస్తవనాడు' మరింత విస్తరించేట్లు మీ అనుదిన ప్రార్థనల్లో గుర్తుంచుకోమనవి. అలాగే మీ స్నేహితులకు పరిచయం చేయగలరు. మీ మీ సేవాపరిచర్య వివరాలు తెలిపి ప్రచురించుకోగలరు.***

***త్వరపడండి! మీ వివరాలు పంపండి!! ప్రచురించుకోండి!!!***

***7వ, సంవత్సరంలో ప్రవేశిస్తున్న 'క్రైస్తవనాడు' పేపరు ప్రత్యేకంగా రూపుదిద్దుకోనుంది. అందుకోసం అనేకులు తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలుపుతూ ఆయా వివరాలు మాకు ఇస్తున్నారు.. పంపుతున్నారు. వారికి మా కృతజ్ఞతలు. మీ పరిచర్యా వివరాలిచ్చి ప్రకటించుకోవాలనుకున్నవారు వెంటనే సంప్రదించండి.***

**Call : 9490266640, 9346960601**

e-mail : christavanaadu1@yahoo.co.in/ christavanaadu@gmail.com

# క్రైస్తవ ముసుగులో మోసగాళ్లు...ధుర్భోధలు!

దుర్భోధకులు చేసే మోసాల్లో 'ప్రార్థనా నూనె' అమ్మకొనుటొకటి. అమాయక విశ్వాసుల్ని బురిడీకొట్టించేందుకు, తమ పబ్బం గడుపుకునేందుకు ఇదో తంత్రం. అసలింతకూ ప్రార్ధనా నూనెలు ఉంటాయా? అవి స్వస్థపరుస్తాయా? ఉండవు గాక ఉండవు. ఈ విషయంలో బైబిలేమంటుందో తెలియజేస్తామని 1-15 ఫిబ్రవరి 'క్రైస్తవనాడు'లో ఇచ్చాం.

## నూనెలు వాటి ఉపయోగాలు

- **ఆలివ్ ఆయిల్**ని లిక్విడ్ గోల్డ్ అంటారు. ఆలివ్ పళ్ల నుంచి తాజాగా నూనెను తీసి, సరాసరి వాడవచ్చు. చెడు కొలెస్ట్రాల్‌ని బాగా తగ్గిస్తుంది. కొలోన్, స్తన,చర్మ కేన్సర్‌కి విరోధి. కేన్సర్, గుండె జబ్బుల వారికి ఉత్తమం. స్ట్రెచ్‌మార్క్స్‌ని తగ్గిస్తుంది. జుట్టు రాలకుండా ఆపుతుంది.
- **ఆవనూనె** చలికాలంలో మాలిష్‌కి ఉత్తమం. తలపై మాలిష్ చేస్తే జుట్టు రాలదు. జీర్ణశక్తిని వృద్ధి చేస్తుంది. జలుబు, దగ్గుకి ఉత్తమం.
- **బాదంనూనె** విటమిన్ ఇ,డిల్తో శరీరానికి పుష్టిని కలిగిస్తుంది.
- **ఖర్జూరపు నూనె** ఇలెయస్ గీనినసుయస్ అనే చెట్టు ఫలాల నుంచి దీన్ని తీస్తారు. దీన్ని ఆఫ్రికన్ ఆయిల్ పామ్ ట్రీ అంటారు. రుచి, రంగు లేని ఈ నూనె చర్మానికి, కీళ్లకి, ఎముకలకి పుష్టిని ఇస్తుంది.

ఈ క్రింది వివరణ చదివి గ్రహించి ఆచరించండి.

**★ మీలో ఎవడైనను రోగియై యున్నాడా? అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను. వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థనచేయవలెను. విశ్వాస సహితమైన ప్రార్థన ఆ రోగిని స్వస్థపరచును. ప్రభువు అతని లేపును. అతడు పాపములు చేసినవాడైతే పాపక్షమాపణ నొందును.**

పై వాక్యాల్లో దేవుడు మనకోసం ఏం చేయగలరో చెప్పారు. ఎలా చేయాలో కూడా చెప్పారు. బైబిలు చెప్పినట్లే చేయాలి. అది రోగికి డాక్టరిచ్చే ప్రిస్కిప్షన్. డాక్టరిచ్చే మందులు ఒక్కసారి రోగాన్ని తగ్గించలేవేమోగాని దేవుని ప్రిస్కిప్షన్ తప్పక తగ్గిస్తుంది. అది దేవుడిచ్చిన మాట. ఆయన ఆడి తప్పరు. నమ్మదగిన వారు. అదే విశ్వాసమంటే! దేవుడిచ్చిన ప్రిస్కిప్షన్‌లో ఎలా ఉంది? సంఘపెద్దలను పిలవాలనుంది. వారు 'ప్రభువు నామమున' రోగికి నూనె రాయాలనుంది. నూనె రాచి విశ్వాససహితంగా దేవునికి ప్రార్థన చేయాలనుంది. నూనెకు కాదు. 'ప్రభువు' అతని లేవునని ఉంది. నూనె కాదు. అతని 'పాపాలు'కూడా దేవుడు క్షమిస్తారని ఉంది. చదివిగ్రహించారుగా!

బైబిల్లో ఉన్నట్లు చేయనివ్వకుండా ఈ యుగ సంబంధపు దేవత అట్టి దుర్భోధకుల 'మనోనేత్రాలను' మూసేస్తుంది. అందువల్ల వారి మాయలోపడి అత్యధిక ధర చెల్లించి అమాయకంగా వారు అమ్మే 'కొబ్బరినూనెను' కొనుక్కుంటున్నారు. అన్నిరోగాలకు కొబ్బరినూనేనా? అని గతంలో మేము ఓ ఆర్టికల్ ఇచ్చాము. ఈ ప్రకృతి దేవుడు ప్రసాదించినది. అందు మనకవసరమైనవన్నీ దొరుకుతాయి. అలాగే ఒక్కోరకమైనా నూనె ఒక్కోరకమైన రోగాన్ని కుదురుస్తుంది. పై వాక్యంలో కూడా దేవుడు 'నూనె' అని వ్రాయించారేగాని అది ఏ నూనె అని చెప్పలేదన్నది గమనార్హం. జాగ్రత్త సుమా! రోగానికి తగిన నూనె ఏదో తెలుసుకుని సంఘపెద్దలను పిలుచుకొని రాయించుకోవాలి. వారు విశ్వాసంతో దేవునికి ప్రార్థన చెయ్యాలి. అపుడే రోగమైనా తగ్గుతుందని దేవుని వాక్య భావం. రోగం తగ్గుటయే గాక ఆ రోగి 'పాపాలను' సహితం దేవుడు క్షమిస్తానంటున్నారు. ఇదెంతో ధన్యకరమైనది.

విశ్వాసులారా! మీరు ఎవరో అమ్మిన నూనెలు కొనుక్కొనుట వల్ల మీకే ప్రయోజనం ఉండదు. ఇది వాక్యం చెప్పిన సత్యము. నూనె రాచి ప్రార్థించుటకు మీ స్థానిక సంఘ పెద్దలే అర్హులన్నది గమనించండి. కాబట్టి ఇకపైనైనా మీరు వాక్యాన్ని మాత్రమే చదివి, గ్రహించి, ఆచరణలో పెట్టాలని కోరుతున్నాం. మరిన్ని సందేహాలు ప్రశ్నలుంటే 'క్రైస్తవనాడు'కు తప్పక వ్రాయండి. అందరి మేలుకొరకు, మోసగాళ్ల బారిన పడకుండేందుకు వాటికి కూడా సరైన వివరణిస్తూ అందరికీ అవగామన కల్పిస్తాం. ఇందులో మీరంతా భాగస్వాములై ప్రోత్సహించాలని ఆశిస్తున్నాం. కొన్ని నూనెలు- వాటి ఉపయోగాలు తెలుసుకోండి. మీకు తెల్సిన వాటి ఉపయోగాలు మాకు తెలపండి ప్రచురిస్తాం.

# Shaping History Through Prayer and Fasting

**These are the thoughts of God.... Through His servant *Derrick Prince***

*I*f we turn to the history records of the Old Testament we find a number of occasions where collective Fasting and Prayer brought forth dramatic changes.

1. Jeshovashapath conquered with out fighting.

2. Ezra (the Scribe) obtains safe conduct by God's power.

3. Esther transforms disaster into a great triumph.

4. Nineveh spreads from the judgment.

The same principles apply even today. Prayer and fasting prepares for God's latter rain. The pattern of Daniel's intercession is an illumintry example of this is found in the intercessory ministry of Daniel. (Daniel 9: 3-3)

Daniels renewed deter mination was wonderfully expressed in his own works.

"I set my face unto the Lord" to seek by prayer and supplications with fasting.............

His actual prayer was recorded in verse 5-7.

His cry was "we have sinned and committed iniquity, oh Lord, righteousness belongth unto thee, unto us confession. Thus Daniel's prayer made a great impact on Nebuchazer by his own involvement. This is expressed in 2 Chronicles 7: 14

On the day of Pentecost when the Holy Spirit was poured up.... This verse of Joel was quoted by peter- Acts 2: 16-17

Between the passage in Joel and that in Acts, there is one significant difference where Joel said ..... "It shall come to pass afterward" "Peter said, "It shall come to pass in the last days"

The day of Pentecost -marked the beginning of the period-defined in the scriptures, "as last days" It is still continues ... until the present age closer.

In this connection, it is very important also to note that out pouring of the Holy Spirit predicted by Joel was to be divided into 2 main phases - "THE FORMER RAIN" AND "THE LATTER RAIN" this is stated in Joel 2:23 God will cause to come down for you the rain, the former rain and the latter rain in the first month.

Now if we turn back to Joel 2:28 and it shall come to pass afterward that I will pour out my Spirit upon all flesh. When Peter said - "In the last days" Joel said "afterwards" in order to understand the total message of Joel - Joel 1: 14 sanctify ye a fast, call a solemn assembly, gather the elders, and all the inhabitants of the land into the house of the Lord your God and cry unto the Lord. To solemnly here mean "to set apart" God's call to a fasting is absolutely necessary.

Joel 2: 12 ... Therefore also now saith the Lord, turn ye even to me with all your heart, with fasting and with weeping.

Joel 2:15 .. The call to fasting comes the third time "Blow the trumpet in Zion, sanctify a fast call a solemn assembly.

The passage continues........... Joel 2:16-17

Gather the people sanctify the congregation, assemble the elders, gather the children and those that suck the breasts, let the Priest. The minister of the Lord weeps between the porch and alter.

Three times in these verse of Joel, God called His people to fasting- than there follows the promise "Afterward I will pour out my Spirit upon all flesh" Verse-28

In this respect our position to day is closely parallel to that of Daniel at the begning of the reign of King Darius. He saw Gods hands moving in the political situation. He saw from the scriptures that Gods time had come for the restoration of His people.

Only in this was God's promise being brought to them.............. fulfillment.

The eternal purpose of God in Daniels day was restoration. God was moving to bring His people back into the inheritance that they had lost through disobedience. The same is true today. The out pouring of the Holy Spirit is God's appointed means God restoration. God declared this - Joel 2:25 I will restore to you the years that the Locust hath eaten.

Three and a half centuries ago the Church experienced reformation. Today God is no longer concerned with reformation, His purpose is a total restoration.

The former rain - brought in to bring a Church that satisfied the divine standards of purity, power and order. The latter rain will restore the church to the same standards. Than and only will the Church be able to fulfill its destiny in the world.

This is the end towards which God is now working.

బిషప్ ఎం.ఎ.పాల్ (విశాఖపట్నం) వారి సౌజన్యంతో...



**టిప్స్ :** ➤ వంటింట్లో ఎప్పుడూ ఓ చిన్న కత్తెరను అందుబాటులో పెట్టుకోండి. కొత్తిమీర, పుదీనా, కరివేపాకు, పచ్చిమిర్చి.. లాంటివాటిని వాడాల్సి వచ్చినప్పుడు.. ప్రత్యేకంగా కత్తితీసుకుని కోయడం మొదలు పెట్టకుండా.. కత్తెరతో కత్తిరిస్తే మీ పని సులువవుతుంది.

➤ ఉప్పు, పసుపు సమపాళ్లలో తీసుకొని ఇత్తడి పాత్రలు తోమితే కొత్తవాటిలా తళతళలాడతాయి.

➤ ఇంటికి పెయింట్ వేసే ముందు అద్దాలను కిరోసిన్‌తో తుడిస్తే మరకలు పడినా సులభంగా వదులుతాయి.

**లోకోక్తులు:** ● మంచి లక్షణాలు గల వ్యక్తులతో కలిసి ఉంటేనే పలుకుబడికి ఎప్పుడూ ముప్పురాదు.

● మనం నడిచిన దారిలో అన్నీ ముళ్లూ, రాళ్లే ఉన్నప్పుడు... ఇతరులను ఆ దారిలో వెళ్లవద్దని హెచ్చరించడం మన ధర్మం.

● ఎన్ని అవాంతరాలు వచ్చినా అనుకున్నది సాధించడమే వివేకవంతుల లక్షణం.



రండి! **విశాఖలో సంగీత పోటీలు** పాల్గొనండి!!

మహాకవి "పురుషోత్తము చౌధరి ట్రస్టు నిర్వహణలో

20 ఆగస్టు 2012 న

# ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు

## "SOLO SINGING" Competitions

| తేది | సమయం | స్థలం |
|---|---|---|
| 20-8-2012 | మ॥ 2.00 గం॥ల నుండి | వై.ఎం.సి.ఎ. (బీచ్ రోడ్డు) అడ్మిరల్ పెరీరా హాల్, విశాఖపట్నం. |

| | | |
|---|---|---|
| 15 సం॥ల వరకు | - | జూనియర్స్ |
| 16 సం॥ నుండి 35 సం॥ | - | యూత్ |
| 36 సం॥ నుండి ఆ పైన | - | సీనియర్స్ |

3 కేటగరిలలో పోటీలకు జరుగును

పాల్గొన్నవారందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికేట్స్ కలవు

సెప్టెంబర్ 2,3,4 తేదీలలో కళాభారతి ఎ.సి. ఆడిటోరియం (మద్దిలపాలెం)లో ప్రతిరోజు సా॥ 6.00 గం॥లకు జరుగు పురుషోత్తము చౌధరి ఉత్సవాలలో ఫలితాలు ప్రకటించి, బహుమతుల ప్రదానం జరుగును.

"ఈ పోటీలు కేవలం దేవుని మహిమపరచడానికే జరుగుతున్నాయి". ప్రార్థనా పూర్వకంగా పోటీలో పాల్గొనండి. సాంప్రదాయ క్రైస్తవ సాహిత్యాన్ని, సంగీతాన్ని కాపాడండి.

**పోటీలో పాల్గొనువారికి నిబంధనలు సూచనలు**

1) సంగీత వాద్య పరికరాలు అనుమతింపబడవు
2) శృతి, లయ, భావయుక్తంగా మంచి ఉచ్చారణతో పాడేవారికి, ప్రాధాన్యత యివ్వబడుతుంది.
3) పల్లవి గాక 2 చరణాలు పాడితే చాలును. (మొత్తం కీర్తనంతా పాడనవసరం లేదు)
4) పోటీ జరుగు స్థలములో, కేవలం రూ.20/- ప్రవేశ రుసుము చెల్లించి పోటీలో పాల్గొనాలి.
5) పోటీల తుది నిర్ణయము, న్యాయ నిర్ణేతలదే.
6) వయసు ధృవీకరణ పత్రము కమిటీవారు అడిగితే యివ్వాలి.
7) ప్రతి కేటగరీలోను ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు కలవు.

– కార్యనిర్వాహక సభ్యులు

రండి! వినండి!! పరవసించండి!!! శాస్త్రీయ భక్తి సంకీర్తనల దేవుని స్తుతించండి!

**మూడు రోజుల మహోత్సవాలు**

మహాకవి, పురుషోత్తము చౌధరి ట్రస్టు నిర్వహణలో

2,3,4 సెప్టెంబర్ 2012

# ఆంధ్రక్రైస్తవ కీర్తనలు

అందరూ ఆహ్వానితులే!

వేదిక : కళాభారతి ఆడిటోరియం (ఎ.సి.), పిఠాపురం కాలనీ మద్దిలపాలెం బస్టాండ్ దగ్గర, విశాఖపట్నం.

– కార్యనిర్వాహక సభ్యులు

లోకోక్తులు: • నువ్వు ధైర్యంగా ఒక్క అడుగు ముందుకు వేస్తే విజయం పది అడుగులు ముందుకు వస్తుంది. - ఠాగూర్

• జీవితంలో ప్రతి గొప్ప విజయమూ... ఓ పెద్ద నిరాశ తర్వాతే దక్కుతుంది. - హెన్రీ వార్డ్ బీచర్

## వచ్చేసంచికల్లో...

తప్పక చదవండి! దేవుని(వాక్యం)లో బలపడండి!! మరనేకులను బలపర్చండి!!

❑ క్రైస్తవులకు ముగ్గురు దేవుళ్ళా?! ❑ పరిశుద్ధాత్మ అంటే? ❑ 'పావురం దేవుడా?' అలా చూపుతూ నేర్పే క్రైస్తవులకు బుద్ధిజ్ఞానం ఉందంటారా? ❑ యేసుక్రీస్తు దేవుడు కారా? ❑ సిలువ, దానికో ఘన్నీలాంటి వస్త్రం ఉన్న చిత్రాలు చూపే క్రైస్తవులు విశ్వాసులకు నేర్పేదేంటి? అవి చూపుకి అందంగా కన్పడినంతమాత్రాన దేవుని వాక్యానికి అనుకూలమని భావించవచ్చా? 'సిలువ, దానికో ఘన్నీ' ❑ యేసుక్రీస్తు ఫొటో ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా? ❑ క్రీస్తు సంఘమే పరలోకం వెళ్తుందా? ❑ వివాహాల్లో హిందూ సాంప్రదాయాలు పాటించొచ్చా? మూడుముళ్ళు... తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలకు సాదృశ్యమా? ❑ యెరూషలేమును గూర్చి క్రైస్తవ టి.వి.చానళ్లలో చెబుతున్నది లేఖనాను కూలమా? ❑ 'మరనాత' అనొచ్చా...? ❑ బైబిల్‌పై క్రైస్తవేతరుల, ఇస్లాం బోధకుల ప్రశ్నలకు జవాబులు ❑ తప్పుడు బోధకుల నోళ్లు మూయించేది విశ్వాసులే! ❑ ప్రార్థనా వీరులా..?! ❑ స్వస్థతావరం గల భక్తులా..? ❑ ప్రవచనాలు చెప్పగలరా..? ❑ పరిచర్యా ముసుగులో ఆస్తులు కూర్చుకొనుట తగునా? ❑ తీర్పు తీర్చకూడదా? ❑ సేవకులను ఏమీ అనరాదా? ❑ షరరబ్బబ్బబ్బబ్బ ఇదో భాషా? ❑ తెలుగు బైబిల్లో తప్పులున్నాయా? ❑ హీబ్రూ గ్రీకు భాషలు నేర్చుకొనుట తప్పనిసరా..? ❑ సభల్లో... 'ఇదిగో ఇక్కడ పరిశుద్ధాత్మ దేవుడు సంచరిస్తున్నాడు', "ఆయన గాయపడిన హస్తం మనపై అల్లాడుచుండుట చూస్తున్నా.." అనుట వింటాం! ఆ మాటలు నమ్మవచ్చా..? 'బహిరంగంగానే అబద్ధాలు' ❑ సంఘాల్లో, ఫెలోషిప్పుల్లో రాజకీయాలు? ❑ బైబిల్ ఎరుగని కాపర్ల, నాయకుల పిల్లలు! ❑ మొదట్లో 'యేసు' ప్రభువు! తర్వాతి దినాల్లో 'కాసు' ప్రభువే! 'మొదట యేసే తర్వాతంతా కాసే!' ❑ రూపాయలకు డిగ్రీలు, డాక్టరేట్లు అమ్ముకుంటున్న బోగస్ బైబిల్ కాలేజీలు! ❑ అనాధలను ఆదరిస్తామంటూ అడుక్కుతింటున్నవారెందరో! 'సొమ్ము అనాధలది సోకు వీళ్ళది, వీరి పిల్లలది'. ❑ ఆశీర్వాదమంటే స్కార్పియో, స్కోడా కార్లు, మేడలేనా? ❑ సేవకివ్వబడిన సొమ్ములతో ఎకరాలకు ఎకరాలు స్థలాల్లో క్యాంపస్‌లు నిర్మించుకొనుటను బైబిల్ సమర్థిస్తుందా? 'సేవకివ్వబడిన సొమ్ములు ఆస్తులుగా మారుతున్న వైనం!' ❑ రోగాలన్నింటికి కొబ్బరినూనేనా? 'నూనె వ్యాపారం' ❑ రూమాళ్ల వ్యాపారం ❑ మా టి.వి. ప్రోగ్రాం స్పాన్సర్ చేసి బాగుపడ్డారు 'మోసాల్లో ఇదోరకం!' ❑ దెయ్యాలు వెళ్లగొడతామంటుంటారు ❑ అమాయక విశ్వాసులను మభ్యపరిచి మోసగించే 'లైవ్ ప్రోగ్రాములు' ❑ 'దేవుడు ఇప్పుడే మాట్లాడాడు, కన్పడ్డాడు' అంటూ మోసగిస్తారు.

ఇలా ఇంకా ఎన్నో ఎన్నెన్నో... ప్రతిదానిపై బైబిల్‌ను బట్టి 'క్రైస్తవనాడు' పేపరు వివరణలిస్తుంది. అందు తన మన తేడాలుండవు. దేవుని వాక్యానికే మేం కట్టుబడి ఉంటాం. వాక్యం అర్థంగాక దానికి విపరీత అర్థాలు తీస్తూ తమ పబ్బం గడుపుకొనే ఎవరినీ విడిచిపెట్టం. 'లోకంలో' వారెంతటివారుగా గుర్తింపబడినా దేవుని వాక్యాన్నిబట్టి అట్టివారి అక్రమాలను తేటతెల్లం చేస్తాం. సత్యమేంటో అందరికి అర్థమయ్యే రీతిన వివరిస్తాం. ఇప్పటికే అనేకమందిచే బోధించబడిన లేఖనాతిక్రమాలను 'క్రైస్తవనాడు' లేఖనానుసారంగా అనగా తిరిగి ప్రశ్నించలేని విధంగా వివరించింది. అందుకు 'దేవునికి స్తోత్రము'. రాబోవు పేపర్లను మిస్సవకండి! 'క్రైస్తవనాడు' పేపరు విస్తరించేట్లు మీ కుటుంబ ప్రార్థనల్లో గుర్తుంచుకోవాలని కోరుతున్నాం. బైబిల్‌నుబట్టి వ్రాయబడుతున్న ప్రతి ఆశ్చర్యకర అంశాన్ని పాఠకులు ఎప్పటివలే వీలున్నంతమట్టుకు అందుబాటులోనున్న వారందరితోనూ పంచుకోవాలని కోరుతున్నాం. మీరు చేస్తున్న పరిచర్యల వివరాలు మాకు తెలిపితే వీలును బట్టి ప్రచురించగలం. అలాగే ఫెలోషిప్‌లు జరిగే సమయాలను తెలిపితే వచ్చేందుకు ప్రయత్నిస్తాం. - *క్రీస్తునందు బ్రదర్ వై. కనకరాజు.*

# I SAY IT AGAIN, "REJOICE"

## (Philippians 3:1)

Paul used forms of the words "joy" and "rejoice" several times in his letter:

1. He referred to believers and their dprogress in the faith as a cause for joy, particularly those he had led to Christ.

Philippians 2:2 Then make me truly happy by agreeing whole heartedly with each other, loving one another, and working together with one heart and purpose.

Colossians 2:5 For though Iam far away from you, my heart is with you. And I am very happy because you are living as you should and because of your strong faith in Christ.

1 Thessalonians After all, what gives us hope and joy, and what is our proud reward and crown? It is you! Yes, you 2:19-20 will bring us much joy as we stand together before our Lord Jesus when he comes back again. For you are our pride and joy.

(See also Romans 15:32; 16:19; 2 Corinthians 1:24; 7:9, 16; 13:9; Philippians 1:3-5, 25; 4:1; Philemon 7)

2. Many times, Crhristian joy comes as a result of suffering for Christ. Although it is difficult to graps this concept, knowing that God is working in salvation produces this joy.

Philippians But even if my life is to be poured out like a drink offering to complete the sacrifice of your faithful 2:17-18 service (that is, if I am to die for you), I will rejoice, and I want to share my joy with all of you. And you should be happy about this and rejoice with me.

Colossians We also pray that you will be strengthened with his glorious power so that you will have all the 1:11-12 patience and endurance you need. May you be filled with joy, always thanking the Father, who has enabled you to share the inheritance that belongs to God's holy people, who live in the light.

Colossians 1:24 I am glad when I suffer for you in my body, for I am completing what remains of Christ's sufferings for his body, the church.

(See also Romans 12:12-15; 1 Corinthians 8:2; 2 Corinthians 6:4-10)

3. Joy is ultimately a gift of the Holy Spirit, not something we can produce in ourselves. It comes as a result of God's love for us.

Romans 14:17 For the Kingdom of God is not a metter of what we eat or drink, but of living a life of goodness and peace and joy in the Holy Spirit.

Romans 15:13 So I pray that God, who gives you hope, will keep you happy and full of peace as you believe in him. May you overflow with hope through the power of the Holy Spirit..

Galatians 5:22 But when the Holy Spirit controls our lives, he will produce this kind of fruit in us: love, joy, peace, patience, kindness, goodness, faithfulness.

1 Thessalonians So you received the message with joy from the Holy Spirit in spite of the severe suffering it brought 1:6 you. In this way, you imitated both us and the Lord.

జీవజలములు మినిస్ట్రీ అధినేత రెవ. ఎ. షాలేమ్ ఇశ్రాయేలు (విశాఖపట్నం) వారి సౌజన్యంతో....

# క్రీస్తు నామము



బ్రదర్ **ఎస్.ఆర్.తిరుగుళ్ల**
చీపురుపల్లి

కొత్త నిబంధన చదువునపుడు అందు క్రీస్తునామము అనేక మారులు చెప్పబడియుండుట వలన మనం ఆశ్చర్యపడవచ్చు. పేరు ప్రాముఖ్యం కాదని, దానిలో యేమియు లేదని కొందరు వాదింతురు. కొన్ని నామముల యెడల యిది సత్యమే కావచ్చుగాని ప్రభువు నామమట్టిది కాదు. ఈ విషయంలో మనం క్రింది సంగతులను గమనించుదాం.

**1.**దేవుని ప్రజలొక క్రొత్త నామమును బట్టి పలువబడుదురని యెషయా **62:2**లో మనం చూడగలం. క్రొత్త నిబంధనలో సంఘము క్రీస్తు నామము ధరించవలెనని (రోమా **16:16** & **1** కొరింథీ **12:13**), వ్యక్తి గత సభ్యులు క్రైస్తవులుగ పిలువబడవలెననియు (అపో.కా. **11:26**) కనుగొనగలం.

**2.** కుటుంబ నామం : ఎఫెసీ **3:14-19**లో పౌలు యిట్లు పలికెను - " ఈ హేతువు చేత పరలోకము నందును, భూమి మీదను ఉన్న ప్రతికుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్ళూని... ప్రార్థించుచున్నాను.''

**3.** సంఘం క్రీస్తు యొక్క పెండ్లికుమార్తెయని చెప్పబడినది. పెండ్లి కుమార్తె ఆయనపేరును ధరించును (ప్రకటన **21:9, 22:17**). క్రీస్తుకు ఒకే ఒక్క పెండ్లి కుమార్తె యున్నది. ఆయన తిరిగి వచ్చినప్పుడు ఆయన నామమును ధరించిన దాని కొరకు వచ్చును (ఎఫెసీ **5:27**)

**4.** ఆయన నామం ప్రతినామమునకు పై నామం. "అందుచేతను పరలోకమందున్న వారిలోగాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలో గాని, భూమి మీద ఉన్నవారిలో గాని, భూమి క్రింద ఉన్నవారిలోగాని, ప్రతివాని మోకాలు యేసు నామమున వంగునట్లును ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి, ప్రతినామమునకు పై నామమును ఆయనకు అనుగ్రహించెను'' (ఫిలిప్పీ **2:9-11**)

**5.**క్రీస్తునామంలో నమ్మకముంచవలె. ''దేవుని కుమారుని నామమందు విశ్వాసముంచు మీరు నిత్యజీవము గలవారని తెలుసుకొనునట్లు నేను ఈ సంగతులను మీకు వ్రాయుచున్నాను'' (**1**యోహాను **5:13**).

**6.**క్రీస్తు నామమును ఒప్పుకొనవలె. "ప్రభువు నామమును ఒప్పుకొనుప్రతివాడు దుర్నీతినుండి తొలగిపోవలెను'' (**2**తిమొతి **2:19**)

**7.** మారుమనస్సు పొంది క్రీస్తునామమున బాప్తిస్మము పొందవలె. "మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అనువరమును పొందుదురు'' (అపో.కా. **2:38**)

**8.** ప్రభువు నామమున ఆరాధనకు కూడుకొనవలె. ''ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని'' క్రీస్తు చెప్పెను. (మత్తయి **18:20**).

**9.**సమస్తమును ఆయన నామమున చేయవలె. "మరియు మాటచేతగాని, క్రియ చేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు, సమస్తమును ఆయన పేరట చేయుడి (కొలస్స **3:17**)

**10.** నీతిమంతులు ఆయన నామమును బట్టి హింసింపబడుదురు. "మీరు నా నామము నిమిత్తము అందరిచేత ద్వేషింపబడుదురు. అంతము వరకును సహించినవాడు రక్షింపబడును'' (మత్తయి **10:22**).

**11.** క్రీస్తు నామమున ప్రార్థన చేయవలె. '' మీరు నా నామమున దేనినడుగుదురో తండ్రి కుమారుని యందు యహిమ పరచుటకై దానిని చేయును'' (యెహాను **14:13**).

**12.**క్రీస్తు నామంను దూషించరాదు. "మీకు పెట్టబడిన శ్రేష్టమైన నామమును దూషించువారు వీరేగదా?'' (యాకోబు **2:7**).

**13.** పాపక్షమాపణ క్రీస్తు నామమున దొరకును. ''చిన్నపిల్లలారా, ఆయన నామమును బట్టి మీ పాపములు క్షమించబడినవి గనుక మీకు వ్రాయుచున్నాను (**1** యోహాను **2:1**).

**14.** ఆయన నామమున కృషిచేయవలె. " నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి అలయులేదనియు నేనెరుగుదును'' (ప్రకటన **2:3**)

**15.** క్రీస్తు నామం ద్వారా నిత్యజీవం కలుగును. "యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను'' (యోహాను **20:13**).

కావున క్రీస్తు నామము ఎంత ప్రాముఖ్యమైనదో గ్రహించగలము. ఇది నిజము గనుక మనము వ్యక్తిగతంగాను సంఘపరంగాను క్రీస్తు నామమును ధరించుట అలత్యవసరము. క్రీస్తు సంఘసభ్యులనగా క్రైస్తవులనియే తెలియును గదా!

సామ్యూల్ ఆర్ పట్టా మినిస్ట్రీస్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో విశాఖలో జరిగిన

# ఇది మార్పుకు సమయం

*విశాఖ, గురజాడ కళాక్షేత్రం :* క్రైస్తవ టి.వి. ఛానళ్లలో తరచుగా కన్పించే బోధకులు రెవ. సామ్యూల్ ఆర్. పట్టా తమ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో విశాఖలో సభలు జరిపారు. ఈ సభల్లో ఆయన శ్రీమతి పాస్టర్ మెర్లిన్ పట్టా కూడా వర్తమానం అందించారు. అలాగే విశాఖలో గల ట్రినిటీ లూథరన్ చర్చిలో జరిగిన యూత్ మీటింగ్‌లో ఆయన కుమారుడు వాక్యమందించారు. మీటింగులు జరిగిన గురజాడలో ఆయన పరిచర్యకు సంబంధించిన పుస్తకాలు, ప్రసంగ డివిడిలు అందుబాటులో ఉంచారు. ఆయన కుమార్తె జరిగిన వాటిని, హాజరైనవారిని ఫోటోలు తీస్తూ మీటింగ్‌లో కలియతిరిగారు. ఆ విధంగా మొత్తం కుటుంబమంతా సేవాభారం కలిగియుండడాన్ని కొందరు పాస్టర్లు కొనియాడారు.



ప్రసంగిస్తున్న రెవ. సామ్యూల్ ఆర్. పట్టా ▲

▼ హాజరైన ప్రముఖులు, కాపర్లు, విశ్వాసులు



విశాఖపట్నం మరనాత మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో

# ఆధ్యాత్మిక సమావేశములు

## సేవకొచ్చావంటే.. చావడానికొచ్చినట్లే : దైవదాసులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి



హాజరైన కాపర్లు, విశ్వాసులు



దైవదాసులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి

*విశాఖపట్నం :* సియంఆర్ ఫంక్షన్ హాల్లో ఆధ్యాత్మిక సమావేశాలు జరిగాయి. దైవదాసులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి ముఖ్య ప్రసంగీకులుగా వచ్చారు. విశాఖలో గల మరనాత మినిస్ట్రీస్ ఈ సమావేశాలను ఏర్పాటు చేసింది. ఈ మినిస్ట్రీ తరుపున ఇక్కడన్ని కార్యక్రమాలు చూస్తున్నది దైవదాసులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి పెద్ద అల్లుడు సిరిపురపు సైలష్ ప్రకాశ్ (సాయిరాం) దంపతులు. ఈ సమావేశాల్లో కాపర్ల సదస్సులో దైవదాసులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి పలికిన మాటల్లో కాపర్లకు అనేక హెచ్చరికలు ఉన్నాయి. వాటిలో కొన్ని ఇస్తున్నాం చదవండి.

❑ సేవ చేయడానికి వచ్చావంటే చావడానికని అర్థం.

❑ చావంటే భౌతికమైనది కాదు. యేసు కొరకు మనకున్న వేవైనా చంపుకోవడమే.

❑ దేవుని ఇతరులకు ప్రకటించని ఏ సేవకుడూ వర్ధిల్లడు. చెల్లాచెదురైపోతాడు. అందుకు ఇశ్రాయేలీయుల చరిత్రే ఓ సాక్ష్యమన్నారు.

❑ విత్తనాలు విత్తితేనే పంటలు వస్తాయి. మొక్కలు మొలుస్తాయి. కానీ ఏవీ విత్తకుండానే కలుపు మొక్కలు మొలుస్తాయి. అందుక్కారణం... నేల శాపగ్రస్తమైందని గ్రహించాలి. అలాగే మనలోను దైవవ్యతిరేకమైనవి సహజ సిద్ధంగానే ఉంటుంటాయి. అవి త్రుంచుకోవాలి. క్రీస్తులో నూతన సృష్టిగా మనముండాలి.

❑ క్రీస్తు ఇచ్చిన నూతన పురుషున్ని మనలో డెవలప్ చేసుకోవాలి. అప్పుడు పాత పురుషుడు మనలోనుంచి పోతాడు. అందుకు దేవుని వాక్యంతో దున్నాలి. అప్పుడే సాధ్యం.

ఇలా ఆనాడు దైవదాసులు గుళ్లపల్లి మోజెస్ చౌదరి తన ప్రసంగాన్ని కానిచ్చారు. చదువబడిన లేఖనాన్ని ఎలా వివరిస్తారోనన్న ఆసక్తి వచ్చినవారిలో కన్పించింది. ఆ లేఖనాన్ని వివరించలేదు.

# 2013 జనవరిలో మరోసారి విశాఖ వస్తున్న బిషప్ రిటివి



క్రీ.శ. 2013 జనవరిలో బిషప్ రిటివి విశాఖపట్నం రానున్నారు. 'జీవితమార్పు' పేరట మహాసభలు జనవరి 16 నుంచి 20 వరకు జరగనున్నాయి. ఎప్పటివలే ఈ మీటింగులను పాస్టర్ సామ్యూల్ తాటికొండ నిర్వహిస్తున్నారు. ఈ సభల వేదిక తదితర వివరాలు త్వరలో తెలియజేస్తామని ఆయన చెప్పారు.

◀ బిషప్ రిటివి



పాస్టర్ సామ్యూల్ తాటికొండ ▶

**సత్య ఘోష!**

● సేవకివ్వబడింది ఆస్తులుగా మార్చితే.. కుటుంబమే నశిస్తుంది! ఆత్మల సంపాదనకై సువార్తకు ఖర్చుచేస్తే కుటుంబం అనేకులకు ఆశీర్వాదంగా ఉంటుంది.

● నాటి సేవలో అపొస్తలులు.. నడిచే దేవాలయాలు! నేటి సేవలో అనేకులు నశించే దెయ్యాలు!!

● బైబిలుకిచ్చే సమయంఅనేకమంది సేవకుల్లో తక్కువ! అడుక్కోడానికిచ్చే సమయం మాత్రం ఎక్కువ!!

● బైబిలు ద్వారా క్రీస్తును మరింత ఎరిగేందుకు సమయమే ఉండదు.. విదేశీయులను వెతికేందుకు, భ్రమపరచి దోచుకునేందుకు సమయాసందర్భాలే ఉండవు.

● వాక్యాసక్తి కనబర్చరెందులో... ధనాసక్తి కన్పరుస్తారన్నింట్లో!!

బ్రదర్ వైకెయార్





※ లాస్‌వెగాస్ ప్రపంచంలోనే ఎక్కువ హోటల్ గదులున్న నగరం.



※ శాస్త్రవేత్తలు ఏటా ఏడు వేల కొత్త కీటకాల్ని గుర్తిస్తున్నారు.

※ ప్రపంచంలోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే టాస్మేనియా(ఆస్ట్రేలియా) లో గాలి చాలా స్వచ్ఛంగా ఉంటుంది.

※ జిరాఫీలు, ఎలుకలు నీళ్లులేకుండా ఒంటెకంటే ఎక్కువ కాలం జీవించగలవు.

※ ఎడమ చేతివాటం వారి కంటే కుడిచేతివాటం వారి జీవితకాలం 9సంవత్సరాలు ఎక్కువ.

※ హత్యలు, ఆత్యాచారానికి పాల్పడిన వారిలో 98శాతంమంది బంధువులు లేదా స్నేహితులే.

※ ఫిలిప్పీన్స్, వాటికన్ సిటీల్లో విడాకులు నిషిద్ధం.

※ మనుషులు సాధారణ స్థితిలో రోజుకు 11వేల లీటర్ల గాలిని పీల్చి వదులుతారు.




※ ఒక నిప్పుకోడి గుడ్డు రెండు డజన్ల మామూలు కోడిగుడ్లతో సమానం. అందువల్ల ఆ గుడ్డుతో 12మందికి ఆమ్లెట్లు వేసి ఇవ్వొచ్చు.

※ గుర్రాలు నిల్చుని నిద్రపోగలవు. అవి నిలబడి నిద్రపోయేటప్పుడు వాటి కండరాలకు పని ఉండకపోవడమే ఇందుకు కారణం.



※ కనుపాపలు మనిషి జీవితకాలమంతా పెరుగుతూనే ఉంటాయి.

※ చైనాగోడ నిర్మాణంలో కొన్ని ఇటుకలను గట్టిగా చేసేందుకు బియ్యపు పిండిని ఉపయోగించారు.



※ కొలంబియాలోని లోరోలో ప్రపంచంలోనే అత్యధికంగా సగటున (సంవత్సరానికి) 13,000మి.మీ. వర్షం పడుతుంది.

※ యుఎస్‌లో కంటే చైనాలోనే ఇంగ్లీష్ మాట్లాడేవారు ఎక్కువగా ఉన్నారు.




※ డాల్ఫిన్లు వాసన పసిగట్టలేవు. రుచిద్వారా మాత్రమే అవి వస్తువులూ జంతువుల గురించి తెలుసుకోగలుగుతాయి.

※ ఏ రెండు జీబ్రాల శరీరంపై చారలు ఒక్కలా ఉండవు.

※ ఐస్‌కి ఫ్లేవర్‌ను జతచేసి ఐస్‌బార్‌ని కనుక్కున్నది రోమన్లు. ఆ రుచి తరువాత ప్రపంచానికంతటికి నచ్చి వందల వేల ఐస్‌క్రీములు తయారవుతున్నాయి ఇప్పుడు.

※ మృతదేహాలు నేలమీదకన్నా నీటిలో నాలుగురెట్లు వేగంగా కుళ్లిపోతాయి.

※ ఉరిశిక్షను రద్దు చేసిన తొలిదేశం ఆస్ట్రియా.



※ స్ట్రాబెర్రీలకోసం ప్రత్యేకంగా ఒక మ్యూజియమే ఉంది బెల్జియంలో. స్ట్రాబెర్రీల్లోని రకాలు, పంట వివరాలు అన్నీ అక్కడ తెలుసుకోవచ్చు.

# వైయంసిఏ నేషనల్ ప్రెసిడెంట్‌గా రొలాండ్ విలియమ్స్



మనదేశంలో క్రీ.శ. 1873 త్రివేండ్రంలో వైయంసిఏ స్థాపించబడిందని చెబుతుంటారు. ప్రపంచవ్యాప్తంగా వైయంసిఏ పేరు క్రైస్తవులకు పరిచయమైనదేననీ అంటారు. ప్రతి మూడేండ్లకోసారి ఎలక్షన్లు జరుపుతారని తెలుస్తోంది. అలా ఇప్పటికీ 32సార్లు జరిగినట్లు చెబుతున్నారు. ఈ సారి ఈ సంస్థకు నేషనల్ అధ్యక్షునిగా విశాఖవాసియైన రొలాండ్ విలియమ్స్ ఎన్నికైయ్యారు. ఈయన క్రైస్తవనాయకులందరికి సుపరిచితులే. నాయకులు జరిపే సభలకు సమావేశాలకు తనవంతు సహకారమందిస్తారన్న పేరు ఈయనకుంది. గత క్రిస్మస్‌లో ఇదే చోట జరిగిన సమావేశములో ఈయన ప్రసంగించినట్లు 'క్రైస్తవనాడు' పాఠకులకు తెలిసిందే. వైయంసిఏకు నేషనల్ అధ్యక్షునిగా విశాఖకు చెందిన రొలాండ్ విలియమ్స్ ఎన్నికగుట ఇదే తొలిసారి. ఈ అధికృత కేవలం విశాఖదే కాదు నేషనల్ అధ్యక్షునిగా ఎన్నికైనవారు గతంలో ఈ రాష్ట్రంలోనే లేరని ఈయనే ప్రథములని చెప్పుకుంటున్నారు. ఈ ఎన్నిక బహు ఖర్చుతో కూడినదనీ మరొకరికి సాధ్యం కానిదని దాన్ని సాధించినందుకు అభినందనలు తెలియజేసినవారూ ఉన్నారు.

# వైజ్ మెన్స్ క్లబ్ ఆఫ్ వైజాగ్ స్టీల్ నూతన కార్యవర్గం ఎన్నిక!









విశాఖ వైయంసిఏలో వైజ్ మెన్స్ క్లబ్ ఆఫ్ వైజాగ్ స్టీల్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఏర్పాట్లను డా.ఎన్. జయకుమార్‌రావు పర్యవేక్షించారు. ఈ సందర్భంలో వైయంసిఏ నేషనల్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైన రొలాండ్ విలియమ్స్ సన్మానించబడ్డారు. నూతన కార్యవర్గంలో సెక్రటరీలో వసంతరావు, మెంబర్లుగా పి సునీల్ (లవ్ ఎన్ కేర్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ యేసుపాదం పెద్ద కుమారుడు), ట్రినిటీ లూథరన్ చర్చి పెద్ద రెవ.కుమార్ దాన్‌లు క్రైస్తవులు. పోతినమల్లయ్యపాలెం మాజీ సర్పంచ్ మరియు వైయస్‌ఆర్‌సిపి నాయకులు రోసిరెడ్డి మరో మెంబరుగా ఉన్నారు.

# మీ స్పందనను బట్టి కృతజ్ఞతలు!

'కాస్త క్రొత్తగా... క్రైస్తవనాడు' అని గత పేపర్లో క్రైస్తవనాడు సైజును గురించి ఓ ప్రకటన ఇచ్చాం. దానిపై అనేకులు స్పందించారు. ఇప్పటి ఈ పెద్దసైజు పేపరు కంటే గతంలోనున్నట్లే 'క్రైస్తవనాడు' ఉంటే బాగుంటుందన్న అభిప్రాయాలను వ్యక్తపర్చారు. ఇప్పటి వరకు తమ తమ అభిప్రాయాలను చెబుతూ స్పందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు చెబుతున్నాం. 'క్రైస్తవనాడు' యెడల మీ ఆదరాభిమానాలు ఇంతకుమించి పొందేందుకు మా శాయశక్తులా కృషి చేస్తాం. వ్రాయబడుతున్న అనేక అంశాలపై మీ స్పందన మరింత పెరగాలని ఆశిస్తున్నాం. అప్పుడే దేవుని వాక్యపు లోతుల్లోగల మరనేక సంగతులను అందున్న మర్మాలను వెల్లడిచేసేందుకు మాతోబాటు మరింతమంది ముందుకు వస్తారు. అట్టివారిలో పాఠకులందరూ ఉండాలన్నదే మా ఆకాంక్ష. మీ స్పందనను బట్టి మరోసారి కృతజ్ఞతలు చెబుతూ... -ప్రేమతో బ్రదర్ వై. కనకరాజు



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh. Ph : 9490266640,9346960601.*
*E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*